11వ పాఠం సెప్టెంబరు 5-11

# యేసు యొక్క చరిత్రను పంచుకొనుట

## సబ్బాతు మధ్యాహ్నము సెప్టెంబరు 5

ఈ వారమునకు చదువ వలసిన వాక్యములు : ఎఫెసి 2:1-10; 1యోహాను 4:7-11; మార్కు 5:1-20; హెబ్రి 10:19-22; గలతి 2:10; 1కొరింథి 1:30.

**కంఠతవచనం:** "దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవము గలవారని తెలిసికొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను" (1యోహాను 5:13)

ఇంతకుముందు చదివిన పాఠములో సువార్తకున్న శక్తిని బట్టి జీవితములో మార్పు సంభవిస్తుందని తెలుసుకొనియున్నాము. ప్రజలు మీరు అనుసరించుచున్న క్రైస్తవ వేదాంత శాస్త్రమును గూర్చి మీతో తర్కించవచ్చును. కొందరు విశ్వాససూత్రములను గూర్చి వాదించవచ్చును. లేఖనములను నీవు అర్థము చేసుకున్న విధానమును వారు ప్రశ్నించవచ్చు. అయితే యేసు నీకేమైయున్నాడు మరియు నీ జీవితములో ఆయన ఏమి జరిగించాడనే విషయాలను గూర్చి నీ వ్యక్తిగత సాక్ష్యమును వారు ప్రశ్నించలేరు.

యేసును గూర్చి మనకు ఏమి తెలియునో దానిని ఇతరులతో పంచుకోవడమనునది సాక్ష్యమిచ్చుట అని అర్థము. ఆయనకు మనము ఏమైయున్నాము. ఆయన మనకు చేసినది ఏమిటనే విషయాన్ని ఇతరులు తెలుసుకునేటట్లు మన సాక్ష్యము ద్వారా వారికి తెలియజేస్తాము. మనము నమ్ముచున్నదే బైబిలు ప్రకారము సత్యము. ఇతరులు నమ్ముచున్నది అసత్యమని మన సాక్ష్యము ఉండకూడదు. అదే జరిగితే మనము తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొనవలసి వస్తుంది. ఆయన కృపను బట్టి మార్పు చెందిన హృదయము నుండి మన సాక్ష్యము వచ్చినపుడు ఇతరులు ఆయన ప్రేమకు ఆకర్షితులై ఆయన సత్యమును బట్టి ఆశ్చర్యము చెంది మనము నమ్మిన ఆ సత్యము మన జీవితాల మీద చూపించిన ప్రభావమును వారు గుర్తిస్తారు. మన జీవితాలను మార్చిన సత్యమును అనుసరించి బోధించినపుడు వారి జీవితాలకును మరియు మన జీవితాలకును వ్యత్యాసము కనిపిస్తుంది.

ప్రతి విశ్వాస సూత్రమునకు క్రీస్తు కేంద్రమైయున్న యెడల ప్రతి బైబిలు బోధన ఆయన స్వభావమును ప్రతిబింబించినపుడు మనము ఎవరికైతే దేవుని వాక్యమును పంచుకొనుచున్నామో వారు ఆ వాక్యమును అంగీకరించే అవకాశములు చాలా మెండుగా ఉంటాయి.

– సెప్టెంబరు 12, సబ్బాతు దినమున ఈ పాఠము అధ్యయనము చేయుటకు ఈ వారమంతయు సిద్ధపడుడి.

**ఆదివారం** **సెప్టెంబరు 6**

## యేసు : మనము ఇచ్చే సాక్ష్యమునకు మూలాధారము

క్రైస్తవులముగా మనకందరికి చెప్పడానికి ఒక వ్యక్తిగత చరిత్ర ఉంటుంది. యేసు మన జీవితాలను ఏవిధముగా మార్చియున్నాడు? ఆయన మన కొరకు ఏమి చేసాడు అనే విషయాలు అందులో ఉంటాయి.

**ఎఫెసి 2:1-10 చదువుడి. క్రీస్తును ఎరుగకముందు ఏవిధంగా ఉన్నాము? క్రీస్తును అంగీకరించినపుడు మనమేమైయున్నాము?**

ఎ) క్రీస్తును మనము ఎరుగక ముందు : (ఎఫెసి 2:1-3)

---------------------------------------------

---------------------------------------------

బి) క్రీస్తును మనము తెలిసికొనిన తరువాత : (ఎఫెసి 2:4-10)

---------------------------------------------

---------------------------------------------

ఎంతటి ఆశ్చర్యకరమైన మార్పు అది. మనము క్రీస్తును తెలుసుకొనక పూర్వము మనము "అపరాధములచేతను, పాపము చేతను చచ్చినవారమై యున్నాము". ఈ ప్రపంచ ధర్మము చొప్పున నడుచుకొంటిమి. శరీరము యొక్క కోరికలను నెరవేర్చుకొనుచు ఉన్నాము. మరియు స్వభావసిద్ధముగా దైవోగ్రతకు పాత్రులమైయుంటిమి. "ఇంకొక విధముగా చెపాల్పంటే మనము క్రీస్తును ఎరుగకముందు పతనమైన స్థితిలో జీవితానికి ఒక లక్ష్యమంటూ లేకుండా నడుచుకొంటిమి".

మనము సంతోషమును అనుభవ పూర్వకముగా తెలుసుకొనియుండవచ్చును. అయితే మనము ఆత్మ విషయములో ఆతృతతో కూడిన భయమును కలిగియుండవచ్చును మరియు మన జీవితములలో నెరవేరని సంకల్పములు ఉండి యుండవచ్చును. క్రీస్తు చెంతకు చేరుట వలనను మరియు ఆయన ప్రేమను అనుభవించుట ద్వారాను జీవితములో మార్పు సంభవించినది. ఇప్పుడు మనము క్రీస్తునందు నిజముగా "జీవించుచున్నాము" అత్యధికమైన తన కృపా మహదైశ్వర్యమును బట్టి మనము రక్షణ వరమును పొందియున్నాము. "రాబోవు యుగములలో కనుపరచు నిమిత్తము క్రీస్తు యేసునందు మనలను ఆయనతో కూడా లేపి పరలోకమందు ఆయనతో కూడ కూర్చుండబెట్టెను". క్రీస్తునందు మన జీవితమునకు ఒక నూతన భావము మరియు ఒక నూతన లక్ష్యము ఏర్పడినది. యోహాను ఈ విధముగా

ప్రకటించెను “ఆయనలో జీవముండెను. ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను” (యోహాను 1:4).

**ఎఫెసి 2:10 చదువుడి. క్రైస్తవుని యొక్క విశ్వాసమునకు సత్క్రియలు ఏవిధముగా మూలకారణమైనవని ఈ వాక్యము మనకు చెప్పుచున్నది? ధర్మశాస్త్రము యొక్క క్రియలు లేకుండా “విశ్వాసము ద్వారానే రక్షణ అనే సందర్భములో ఈ భావమును మనము ఏవిధముగా అర్థము చేసుకొనగలము?” రోమా 3:28.**

-------------------------------------------

-------------------------------------------

**క్రీస్తు వలన మీ జీవితము ఏవిధముగా మార్పు చెందింది? అదే మార్పు ఇతరులను యేసు యొక్క జ్ఞానములోనికి నడిపించుటకు ఎట్లు సహాయపడుతుంది?**

సోమవారం సెప్టెంబరు 7

## పరివర్తనను తీసుకొని రాగలిగే శక్తి కలిగిన వ్యక్తిగత సాక్ష్యము

జెబదయి కుమారులైన యోహాను మరియు యాకోబులను “ఉరిమెడు కుమారులు” అని పిలువబడేవారు. (మార్కు 3:17) అటువంటి మారు పేరును వారికి యేసు పెట్టెను. యేసు మరియు ఆయన శిష్యులు సమరయ మార్గముగుండా ప్రయాణము చేయుచున్నప్పుడు ఎదురైన ఒక సంఘటనలో యోహాను చూపించిన తీవ్ర స్వభావమును బట్టి ఒక ఉదాహరణగా ఆ పేరు పెట్టి పిలుచుట జరిగియున్నది. వారు ప్రయాణించుచున్న సమయములో ఒకసారి రాత్రివేళ బస చేయుటకు ఎంత ప్రయత్నించినా వారు యూదులైనందున సమరయులకు వారి మీదున్న ద్వేషమును బట్టి చివరికి అతి సామాన్యమైన వసతిని కల్పించుటకు కూడా వారు నిరాకరించారు.

ఆ సమస్యకు ఒక పరిష్కారమున్నదని యాకోబు యోహానులు తలంచియున్నారు యేసు యొక్క శిష్యులైన యాకోబు మరియు యోహాను దానిని చూచినపుడు యేసుతో ఈ విధముగా అన్నారు “ప్రభువా ఏలియా చేసినట్లు ఆకాశమునుండి అగ్ని దిగి వీరిని నాశనము చేయునట్లు మేమాజ్ఞాపించుట నీకిష్టమా అని ఆయనను అడిగిరి” (లూకా 9:54). యేసు ఆ సహోదరులను గద్దించెను మరియు వారు వేరే గ్రామమునకు వెళ్ళిపోయారు. యేసు ప్రేమ మార్గమును ఎంచుకంటాడు తప్ప పోరాటమార్గమును ఎంచుకొనడు.

యేసు యొక్క ప్రేమ సన్నిధిలో యోహాను యొక్క ఉద్రేకము మరియు కోపము, దయతో కూడిన ప్రేమ మరియు దయాళుత్వముతో నిండిన ఆత్మగా పరివర్తన చెందినది. యోహాను యొక్క మొదటి పత్రికలో ప్రేమ అనే పథము సుమారు 40 సార్లు కనిపించినది మరియు ఇతర రూపములలో 50 సార్లు కనిపించింది.

**1యోహాను 1:1-4; 1యోహాను 3:1; 1యోహాను 4:7-11 మరియు యోహాను 5:1-5 చదువుడి. యోహాను ఇచ్చిన సాక్ష్యమును గూర్చియు ఆయనకు యేసుతో ఏర్పడిన అన్యోన్య సహవాసమును బట్టియు అతని జీవితములో వచ్చిన మార్పులను గూర్చి ఈ వాక్యాలు ఏమి చెప్పుచున్నవి?**

-----------------------------------------------

-----------------------------------------------

శాశ్వత సూత్రము ఒకటి విశ్వములో ఉన్నది. ఆ సూత్రమును గూర్చి ఎలెన్ జి వైట్ వ్రాస్తూ "దేవుని యొక్క పరిపాలనలో బల ప్రయోగము చేయుట, ఆ ప్రభుత్వము యొక్క సిద్ధాంతములకు విరుద్ధమైనది. ప్రేమతో చేసే సేవనే ఆయన కోరుకుంటాడు. ప్రేమ ఎప్పుడు ఆధిపత్యమును చూపించదు. బలవంతముగాను లేక అధికారముతో ప్రేమను జయించలేరు. కేవలం ప్రేమ ద్వారానే ప్రేమ మేలుకొల్పబడుతుంది" యుగయుగాల ఆకాంక్ష, పుట 22.

మనము క్రీస్తునకు సమర్పించుకున్నపుడు ఆయన ప్రేమ మన ద్వారా ఇతరుల మీద ప్రకాశించును. క్రైస్తవ్యములో మార్పు చెందిన జీవితమే ఒక గొప్ప సాక్ష్యమైయున్నది. అంతమాత్రాన ఇక ఎన్నడూ పొరపాట్లు చేయమని దాని అర్థము కాదు గాని మనముండవలసిన రీతిలో ప్రేమకు మరియు కృపకు ఒక జల ధారవలె ఉండలేకపోతున్నామనే భారము కొన్నిసార్లు కలుగవచ్చును. అయితే నిజముగా క్రీస్తు యొక్క ప్రేమ మన జీవితాల ద్వారా ప్రవహించుట వలన మన చుట్టూ ఉన్న వారికి మనము దీవెనకరముగా ఉంటాము.

**ఇతరులకు క్రీస్తు యొక్క ప్రేమను ఎంత మంచిగా చూపించగలుగుచున్నావు? మీ సమాధానము వలన వచ్చే పరిణామాలను గురించి ఆలోచించుడి.**

**మంగళవారం** **సెప్టెంబరు 8**

## యేసు యొక్క చరిత్రను గూర్చి చెప్పట

యేసు ప్రభువు పంపించిన మొట్టమొదటి సువార్త సేవకులు ఎవరు? వారు శిష్యులలో ఉన్న వారు కాదు. ఆయనను చాలా కాలము వెంబడించిన తన అనుచరులు కాదు. యేసు మొదటగా పంపించిన సువార్త సేవకులలో పిచ్చివారు, అంతవరకు పరిసర ప్రాంతాలలోని గ్రామ ప్రజలను ఉగ్రులైనందున వికృత చేష్టలతో భయమును పుట్టించిన దయ్యాలు పట్టినవారున్నారు.

అస్వాభావికమైన దయ్యముల శక్తి చేత బాధింపబడుచున్న వారిలో ఒకడు వాని కాళ్ళకు మరియు చేతులకు వేసిన సంకెళ్ళను తుత్తునియలుగా చేసి రాత్రింబ వళ్ళుకేకలు వేయుచు, తన్నుతాను రాళ్లతో గాయపరచుకొనుచుండెను. వారి స్వరములలో ఉన్న తీవ్రత వారి హృదయ వేదనను ప్రతిబింబించుచున్నవి (మత్తయి 8:28, 29; మార్కు 5:1-5).

అయితే వారు యేసును కలుసుకున్నారు మరియు వారి జీవితాలు మారిపోయినవి. పూర్వము ప్రవర్తించినట్లు వారు మరి ఎన్నడూ ప్రవర్తించలేదు. యేసు వారిని బాధించుచున్న దయ్యములను వారి దేహములనుండి ఒక పందుల మందలోనికి తరిమివేసెను. అవి పరుగెత్తికొనిపోయి కొండ శిఖరము నుండి సముద్రపు నీళ్ళలో పడి చచ్చెను (మత్త 8:32-34; మార్కు 5:13,14).

**మత్త 8:28-34 చదువుడి. ఆ మనుష్యులకు ఏమి సంభవించినది? అక్కడేమి సంభవించినదో చూచుటకు వచ్చిన గ్రామ ప్రజలు కనుగొన్నదేమిటి?**

-----------------------------------------------

-----------------------------------------------

దయ్యముల చేత పీడింపబడిన ఆ మనుష్యులు క్రీస్తు యొక్క శక్తి వలన పరివర్తన చెందిన నూతన పురుషులయ్యారు. ఇప్పుడు వారు యేసు పాదములచెంత కూర్చొని ఆయన నోట నుండి వచ్చే ప్రతి మాటను ఆలకించడము పట్టణ ప్రజలు చూసారు. మత్తయి సువార్త ప్రకారము దయ్యముల చేత బాధింపబడినవారు ఇద్దరు అని వ్రాయగా మార్కు సువార్త ఆ ఇరువురిలో ఒకని మీదే దృష్టిని పెట్టినట్లు కనిపిస్తున్నది. అయితే ఇక్కడ మనము గమనించవలసిన విషయమేమిటంటే వారిరువురిని భౌతికముగాను, మానసికముగాను భావావేశపూరితముగాను మరియు ఆధ్యాత్మికముగాను బాగుచేసాడు.

**మార్కు 5:18-20 చదువుడి. ఇక్కడ గమనించగా దయ్యాల బారి నుండి విడుదల పొంది నూతనముగా మారుమనసు పొందినవాడు యేసు చెంతనే ఉండాలని కోరినా క్రీస్తు అతనిని ఏమి చేయాలని పంపించివేసెను?**

-----------------------------------------------

-----------------------------------------------

“క్రీస్తు యొక్క బోధనలను వినగలిగే ఆధిక్యత ఆ ఇరువురి మనుష్యులకు కొద్ది సమయమే దొరికినది. అప్పటివరకు ఆయన పెదవుల నుండి వచ్చిన ఒక్క వర్తమానము కూడా వారి చెవులకు వినబడలేదు. యేసు యొక్క శిష్యులు మాదిరిగా అనుదినము ఆయన

చెంతనే ఉండి ప్రజలకు బోధించే సామర్థ్యమును వారు పెంచుకొనలేదు. అయితే వారి వ్యక్తిగత జీవితములో యేసే మెస్సియ్యా అనే సాక్ష్యమును వారు పొందియున్నారు. వారికి తెలిసిన విషయమును ఇతరులకు చెప్పగలిగే సామర్థ్యము వారికున్నది. క్రీస్తు యొక్క శక్తిని కనులారా చూచి, చెవులారా విని, దానిని అనుభవించి తెలుసుకున్న జ్ఞానము వారికున్నది. ఎవరి హృదయమైతే దేవుని కృప ద్వారా ముట్టబడుతుందో అట్టివారు ఆవిధముగా చేయగలరు" – ఎలెన్ జి వైట్, యుగయుగాల ఆకాంక్ష, పుట 340. యేసు యొక్క బోధనలను వినుటకు గలిలయ సముద్ర తీరమునున్న డెకపొలిసులో ఉన్న 10 పట్టణాలు వారి సాక్ష్యముల ద్వారా సిద్ధపడెను. ఇది వ్యక్తిగత సాక్ష్యమునకున్న ప్రభావము.

**బుధవారం** **సెప్టెంబరు 9**

## అభయమిస్తూ సాక్ష్యమిచ్చుట

**1యోహాను 5:11-13; హెబ్రీ 10:19-22; 1కొరింథి 15:1,2 చదువుడి. క్రీస్తునందు మనకు కలుగు రక్షణ విషయమై మనము సాక్ష్యమిచ్చుటకు నిత్యజీవమును గూర్చి ఈ వాక్యాలు ఎటువంటి అభయమిచ్చుచున్నవి?**

------------------------------------------------

------------------------------------------------

యేసునందు మనకు వ్యక్తిగత రక్షణ అభయము లేనియెడల, వేరే వారితో ఆ విషయమై పంచుకొనడం సాధ్యము కాదు. మనకు లేని విషయాన్ని గూర్చి మనము సాక్ష్యమివ్వలేము. కొంతమంది క్రైస్తవులు ఒక ప్రక్క వారి మనస్సాక్షికిలోబడి జీవిస్తూనే రక్షింపబడుటకు ఎప్పటికైనా మంచిగా లేక తగిన వారుగా ఉంటారా లేక లేదా అని నిత్యము ఒక రకమైన సంశయముతో ఉందురు. "నేను నావైపు చూచుకున్నపుడు, రక్షింపబడే వీలు నాకు కనిపించుటలేదు అని ఒకసారి తెలివైన ఒక వృద్ధ బోధకుడు అన్నాడు". "భూదిగంతముల నివాసులారా నావైపు చూచి రక్షణ పొందుడి. దేవుడను నేనే మరి ఏ దేవుడును లేడు" (యెషయ 45:22) అని యుగయుగాల నుండి దేవుని వాక్యము ఎంతో రూఢిగా ఘోషించుచున్నది.

మన ప్రభువు ఎంతో ఉచితముగా అనుగ్రహించుచున్న రక్షణయందు మనలో ప్రతివాడు ఆనందించాలని ఆయన కోరుకొనుచున్నాడు. పాపము తన వెంట తీసుకొని వచ్చే అపరాధ శిక్ష నుండి మనము విడుదల పొందామనియు, ఆయన కృప ద్వారా నీతిమంతులముగా తీర్చబడినామంటే దాని అర్థమేమిటో అనుభవపూర్వకముగా

తెలుసుకోవాలని ఆయన బహు కాలము నుండి ఎదురుచూస్తున్నాడు. “కాబట్టి విశ్వాసమూలమున నీతిమంతులుగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియుందుము” (రోమా 5:1) అని పౌలు వివరిస్తూ ఇంకా ఈ విధముగా మనకు అభయమును కలుగజేస్తున్నాడు. కాబట్టి యిప్పుడు క్రీస్తుయేసునందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు (రోమా 8:1). ఇదే విషయాన్ని అపొస్తలుడైన యోహాను ధృడపరుస్తున్నాడు. “దేవుని కుమారుని అంగీకరించువాడు జీవముగలవాడు. దేవుని కుమారుని అంగీకరింపని వాడు జీవములేనివాడే” (1యోహాను 5:12).

మనము విశ్వాసముతో యేసును అంగీకరించిన యెడల పరిశుద్ధాత్మ ద్వారా ఆయన మన హృదయాలలో జీవిస్తాడు. అప్పుడు నేడే నిత్యజీవమనే వరము మనదవుతుంది. అయితే ఒక్కసారి దేవుని యొక్క కృపను, క్రీస్తునందు రక్షణను మనము అనుభవించినపుడు దానిని ఇక ఎన్నటికి పోగొట్టుకొనలేమని దీని అర్థము కాదు. (2 పేతురు 2:18-22; హెబ్రీ 3:6; ప్రకటన 3:5). మనకు ఆయన చెంత నుండి వెడలిపోయే స్వేచ్ఛా నిర్ణయము ఎల్లపుడు మనకున్నది. అయితే ఆయన ప్రేమను మనము అనుభవించి ఆయన చేసిన బలియాగము యొక్క లోతును గూర్చి అర్థము చేసుకున్న తరువాత మరియు ఇప్పటికి మనలను ఎంతగానో ప్రేమించుచున్న ఆయనను మనము విడిచి వెళ్ళిపోవుటకు ఎన్నడూ ఎంచుకొనకూడదు. యేసు ముందు మనకు అనుగ్రహింపబడిన కృపను ఇతరులతో పంచుకొనుటకు అనుదినము అవకాశముల కొరకు ఎదురు చూడవలసియున్నాము.

**యేసునందు రక్షణ అభయము నీకుందా? అది నిజమైతే దేని మీద నీవు ఆధారపడి ఆ విధముగా భావిస్తున్నావు? నీకు ఎందుకు ఆ అభయము కలిగింది? ఎక్కడ దానిని నీవు కనుగొన్నావు? ఒకవేళ నీకు పూర్తి నమ్మకము ఏర్పడని యెడల ఎందుచేత నమ్మకము కుదురుట లేదు? అభయమును నీవెట్లు కనుగొనగలవు?**

**గురువారం** **సెప్టెంబరు 10**

## విలువైన దాని నిమిత్తము సాక్ష్యమిచ్చుట

“నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడియున్నాను. ఇకను జీవించువాడను నేను కాను క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి నా కొరకు తన్ను తాను అప్పగించుకొనిన దేవుని కుమారునియందలి విశ్వాసము వలన జీవించుచున్నాను” (గలతి 2:20).

క్రీస్తును మనము అంగీకరించినప్పుడు కొన్ని త్యాగములను చేయవలసియున్నాము.

మనలోని కొన్ని విషయాలను ఆయనకు సమర్పించుకోవాలని ఆయన కోరుచున్నాడు. ఆయనను వెంబడించుటకు మనము తీసుకొనవలసిన చర్యలను గూర్చి చాలా స్పష్టముగా తెలియజేయుచున్నాడు.

"మరియు ఆయన అందరితో ఇట్లనెను - ఎవడైనను నన్ను వెంబడింప గోరిన యెడల తన్ను తాను ఉపేక్షించుకొని, ప్రతి దినము తన సిలువను ఎత్తికొని నన్ను వెంబడింపవలెను" (లూకా 9:23). సిలువ మీద పొందిన మరణము వేదనతో కూడినది. క్రీస్తు కోరినట్లు మన జీవితాలను ఆయనకు సమర్పించుకున్నచో మరియు "మన ప్రాచీన పాప స్వభావమును" సిలువ వేయడమంటే అది మనకు కొంత బాధను కలిగిస్తుంది" (రోమా 6:6 చూడుడి) మనము ఎంతగానో మన మనస్సులలో భద్రపర్చుకున్న కోరికలను, జీవితాంతము వాటితోనే జీవించాలనే అలవాట్లను పూర్తిగా విడిచి పెట్టడమనునది కొన్ని సమయాలలో బాధను కలిగిస్తుంది. అయితే వాటిని విడచుట వలన లభించే ప్రతిఫలము బాధకు మించి అధికముగాను మరియు వెలకట్టలేనంతగా ఉంటుంది.

మనము క్రీస్తు కొరకు ఏమి విడిచి పెట్టామనే దానికన్నా మన జీవితాలు మారుటకు క్రీస్తు మన కొరకు ఏమి చేసాడనే విషయాలను గూర్చి మనము ఇచ్చే శక్తివంతమైన సాక్ష్యములు ఇతరుల మీద వారి జీవితాలను మార్చి వేయగలిగే ప్రభావమును చూపిస్తాయి. మనము చేసిన త్యాగముల కన్నా ఆయన చేసిన త్యాగముపైనే వారు వారి మనస్సులను కేంద్రీకరిస్తారు. మనకు మంచిదనుకున్న దానిని విడిచి పెట్టమని క్రీస్తు ఎన్నడూ మనలను అడుగడు. అయినప్పటికి క్రైస్తత్వము యొక్క చరిత్రలో క్రీస్తు కొరకు చేసిన మహత్తరమైన త్యాగాలకు సంబంధించిన వృత్తాంతములు ఎందరిలో ఉన్నవి. అంతమాత్రాన వారు చేసిన త్యాగాల ద్వారా, వారి క్రియల ద్వారా అనగా అది ఎంత నిస్వార్ధమైనప్పటికి వారంతట వారు రక్షణను సంపాదించుకున్నారని దాని భావము కాదు. మానవుని చర్యలు దేవుని యెదుట రక్షణ పొందే అర్హతను సంపాదించుకొనలేవు. దైవ జనులైన అనేక మంది పురుషులు మరియు స్త్రీలు వారి క్రియల మీద ఆధారపడకుండా వారి యెడల క్రీస్తు ఏమి చేసాడో దానిని గ్రహించినవారై "దేవుని పిలుపును బట్టి వారికి సంభవించిన సమస్తమును సమర్పణ బలిపీఠము మీద అర్పించుకున్నారు".

**యోహాను 1:12, 10:10; 14:27 మరియు 1కొరింథి 1:30 చదువుడి. మనము ఇచ్చే సాక్ష్యము క్రీస్తు మన యెడల ఏమి చేసెనో దాని మీద ఆధారపడి యుంటుంది. పైన పేర్కొనిన వాక్యములలో చెప్పబడిన దేవుని కృపా వరములను గూర్చి ఒక పట్టిక తయారు చేయండి.**

------------------------------------------------

------------------------------------------------

పైన పేర్కొనబడిన వాక్యాల ప్రకారము, నీకు క్రీస్తు ఏమి చేసెనో ఒకసారి ఆలోచించి నీ జీవితమంతటిలోను సమర్పించుకున్న క్రైస్తవుడు గానే నీవు ఉండి యుండవచ్చును. లేక ఆశ్చర్యకరముగా నీవు మారుమనస్సు పొందియుండవచ్చును. యేసు నీ యెడల ఎంత మేలు కరముగా ఉన్నాడో మరియు నీకు అనుగ్రహించిన సమాధానము సంతోషము లక్ష్యములను గూర్చి ధ్యానించుడి. నీ జీవితములో ఎదురైన కష్ట సమయాలలో నీకవసరమైన శక్తిని నీవు పొందియున్న దానిని గూర్చి ధ్యానించు.

**యేసు కొరకు నీవు ఎటువంటి త్యాగములను చేయవలసినదిగా పిలువబడినావు? నీ అనుభవము ప్రకారము ఇతరులకు దీవెనకరముగా ఉండే విషయాలను గూర్చి నీవేమి నేర్చుకున్నావు?**

**శుక్రవారం** **సెప్టెంబరు 11**

## అదనపు అధ్యయనము

క్రీస్తు యొద్దకు చొచ్చుకొని వచ్చిన జన సమూహములోని వారికి ప్రాణాధారమైన శక్తి ప్రవేశించినట్లు అనుభూతి పొందలేదు. అయితే రోగముతో బాధపడుచున్న స్త్రీ. ఆమె స్వస్థపడుతుందనే ఆశతో తన చేతితో క్రీస్తును తాకినప్పుడు ఆమెలో స్వస్థత కలిగినట్లు తెలుసుకున్నది. ఆధ్యాత్మిక విషయాలలో కూడా ఆవిధముగానే సంభవించును. మత విశ్వాసమును గూర్చి ఏదో తేలికగా మాట్లాడుకున్నను ఆత్మలో ఆకలి లేకుండా ప్రార్థించినా, విశ్వాసములేకుండా నామకార్ధముగా జీవించినా ఫలితమేమియు రాదు. క్రీస్తు లోక రక్షకుడని అంగీకరించినంత మాత్రాన ఆ విశ్వాసము ఆత్మకు స్వస్థత తీసుకొని రాలేదు. రక్షణార్ధమైన విశ్వాసము అంటే ఏదో కేవలము తెలివితేటలకు సంబంధించిన సత్యమును తెలుసుకొనుటకాదు. క్రీస్తును గూర్చి నమ్మకము సరిపోదు. ఆయనలో మన నమ్మకమును ఉంచాలి. స్వకీయ రక్షకునిగా ఆయనను హత్తుకున్నప్పుడు ఆయన యోగ్యతలు మనకు అనుగ్రహింపబడినపుడు కలిగే విశ్వాసము వలన మాత్రమే మనకు మేలు కలుగుతుంది.

“లోకమునకు క్రీస్తును బయలుపర్చుటకు పరలోకము ఎన్నుకొనిన ప్రతినిధిగా ఉండగోరిన యెడల మనము ఆయన యొక్క విశ్వాస్యతను ఒప్పుకోవాలి. ప్రాచీన కాలములోని పరిశుద్ధుల ద్వారా బయలుపర్చబడిన ఆయన కృపను మనము ఒప్పుకొని

స్వీకరించాలి. అయితే అది మన సొంత అనుభవము ద్వారా జరిగియుంటే అప్పుడు మనము ఇచ్చే సాక్ష్యము ఎక్కువ ఫలప్రదమవుతుంది. దైవ సంబంధమైన శక్తి మనలో పనిచేయునపుడు దానిని బయలుపర్చుటకు దేవునికి సాక్షులుగా పిలువబడుదుము. ప్రతి వారి జీవితము ఇతరులకన్నా విభిన్నముగా ఉంటుంది. వ్యక్తిగత అనుభవాలు కూడా ఆ విధముగానే ఉంటాయి. మన ఆరాధన ఆయన యొద్దకు చేరాలని ఆశపడుచున్నాడు. ఆ రాధన మన వ్యక్తిత్వము మీద ఆధారపడినదై యుండాలి. క్రీస్తును పోలిన జీవితము ఆయన కృపను కీర్తించినప్పుడు మన ఆత్మల రక్షణార్ధమై ఎదురు లేని శక్తి పనిచేయును" -ఎలెన్ జి వైట్, యుగయుగాల ఆకాంక్ష, పుట 347.

**చర్చించుకొనుటకు ప్రశ్నలు :**

1. ఆత్మ చేత బలవంతము చేయు సాక్ష్యములో ఉండే విషయాలు ఏమిటి? అగ్రిప్ప యెదుట పౌలు ఇచ్చిన సాక్ష్యమును అపొ॥ 26:1-23లో చదువుడి. ఆయన సాక్ష్యమునకున్న పునాది ఏమిటి?
2. క్రీస్తు మనకు ఏమి చేసి యున్నాడో అని చెప్పే వ్యక్తి గత సాక్ష్యము ఎందుకు అంత శక్తివంతముగా ఉంటుంది? నీకు అటువంటి అనుభవము కలిగింది. అది మంచిదే. అయితే నీకు కలిగిన అనుభవమును బట్టి నేను ఎందుకు యేసును వెంబడించాలని ఎవరైనా అడిగితే నీ సమాధానమేమిటి?
3. ఒక అవిశ్వాసికి నీవు సాక్ష్యమివ్వాలనుకున్నపుడు నీ సాక్ష్యములో ఏ విషయాలను తప్పించుటకు ప్రయత్నిస్తావు?
4. రక్షణ అభయమును గూర్చి ధ్యానించండి. క్రైస్తవ అనుభవములో దానికి ఎందుకంత ప్రాధాన్యత ఉన్నది? అతి నమ్మకమును ప్రదర్శించకుండా, మన సొంత రక్షణ విషయమై ఎటువంటి అభయమును పొందగలము?

❖❖❖